ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 31-1-2026 పేజీలు : 4

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

## తూచ తప్పక పాటించాలి

- ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ జిజ్వాన్ భాషా షేక్

2 లో..



# వనమంతా జనమై..







- మేడారానికి అనూహ్యంగా పోటెత్తిన భక్తులు.. క్యూలైన్ల వద్ద అదుపు తప్పిన పరిస్థితి
- రద్దీ నియంత్రణకు లాఠీలకు పనిచెప్పిన పోలీసులు
- వీఐపీల తాకిడి పెరగడంతో ఇబ్బందిపడ్డ భక్తులు
- జనజాతరను తలపించిన బస్టాండ్ ప్రాంగణం
- తల్లులను దర్శించుకున్న గవర్నర్, మీనాక్షి నటరాజన్
- ట్రాఫిక్ సమస్యలు.. 15 కి.మీ మేర నిలిచిన వాహనాలు

మేడారం, జనవరి 30 : సాధారణంగా మేడారం మహాజాతరలో ఎప్పుడూ రెండోరోజే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. సమ్మక్క గద్దె చేరిన 24 గంటల తర్వాత జాతర పలుచబడుతుంది. ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. మూడోరోజు భక్తులు వరదలా పోటెత్తారు. ఫలితంగా శుక్రవారం జాతరలో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది. జాతర ప్రాంగణమంతా అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. జంపన్నవాగు, బస్టాండ్ ప్రాంగణం ఇలా ఎక్కడ చూసినా ఇసుకేస్తే రాలనంతగా భక్తజనం కనిపించారు. ప్రత్యేకించి క్యూలైన్ల వద్ద భక్తులను నియంత్రించడం పోలీసులకు సవాలుగా పరిణమించింది. గద్దెల వద్ద కొబ్బరి కాయలు, బెల్లం బుట్టలు తగిలి పలువురికి గాయాలయ్యాయి. రద్దీని నియంత్రించడానికి పోలీసులు పలుమార్లు లాఠీలకు పనిచెప్పారు.

## నర్సంపేటలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ లో ప్రక్రియ

### మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, సీఐ శ్రీనివాస్

నర్సంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి): నర్సంపేట మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో తొలి ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నామినేషన్ పర్వం సజావుగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు.మొత్తం సుమారు 250 నామినేషన్లు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తవడానికి సహకరించిన పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడంతో నామినేషన్ల స్వీకరణ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేక సందేశాలు లేదా అనుచిత ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ స్పష్టం చేశారు.



## పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు నర్సింహ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనగామలోని ధర్మకంచ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీలో డగ్గస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఏ. నర్సింహరెడ్డి పరిశీలించారు. పోలింగ్ బూతులలో కల్పిస్తున్న మౌలిక వసతులు ఎన్నికల సామాగ్రి రవాణా, భద్రత , తదితర అంశాల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని భద్ర పర్చిన ఎన్నికల సమాగ్రిని గదిని, ఏకశిల డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్, సామాగ్రి పంపిణీ ప్రదేశాన్ని, రిసెప్షన్ కేంద్రాలను అబ్జర్వర్ పరిశీలించారు. పోలింగ్ జరిగే అన్ని పోలింగ్ స్టేషన్లలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎన్నికల మెటీరియల్ పంపిణీకి ముందస్తుగా రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరుపుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో సమస్యలు రాకుండా ఏర్పట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సాధారణ పరిశీలకులు సూచించారు, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మాత్య నాయక్, జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఫామ్--ఏ అందజేత

పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచనల మేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రవికి బీఆర్ఎస్ పార్టీ ఫామ్--ఏను అధికారికంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలి పాల్గొని పార్టీ తరఫున ఫామ్--ఏను సమర్పించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పార్టీ ప్రక్రియలను నిబంధనల మేరకు పూర్తి చేస్తున్నట్లు బీఆర్ఎస్ నేతలు



## నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే నిజాయితీ సేవాభావం ఉన్న బిజెపి అభ్యర్థులను గెలిపించండి

### -భారతీయ జనతా పార్టీ 30 వార్డుల నుండి పోటీ

### -డాక్టర్ గోగుల రాణా ప్రతాప్



నర్సంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి): నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 30 వార్డ్ లలో నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు జిల్లా ముఖ్య నాయకులు అందరూ కలిసి పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు అందజేసి వారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలంటే నిజాయితీగల, సేవాభావం ఉన్న బిజెపి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, స్థానిక సంస్థల్లో కూడ అదే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలంటే బిజెపి అధికారంలోకి రావడం అవసరం. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలపై బిజెపి స్పష్టమైన ప్రణాళికతో ప్రజల ముందుకు వస్తోంది" అని తెలిపారు.అలాగే ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అందరూ ఐక్యంగా పనిచేసి ఘన విజయం సాధించాలన్నారు.కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా ఇన్చార్జీలు జిల్లా పదాధికారులు,నియోజకవర్గ పదాధికారులు,పోటీ చేసే అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పక పాటించాలి

### -ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ర్యాలీలకు, వాహనాలకు, మైక్, ప్రచార సామాగ్రి ముద్రణ అనుమతులలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టి నకళ్ళ ప్రతులను భద్రపర్చుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల నోడల్, జోనల్ అధికారులతో సాధారణ పరిశీలకులు నర్సింహ రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో కీలకమని, ఎక్కడా ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తితో పాటు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ పూర్తి అయిన పిదప , బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్‌కు, మెటీరియల్ పంపిణీ కి చేపట్టవలసిన చర్యలపై పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ తప్పని సరిగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, యం.సి.సి. బృందాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ల ఉల్లంఘన జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున యం.సి.సి. నోడల్ అధికారి దశల వారిగా నివేదికలను సమర్పించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘనపై ఏమైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమం తప్పకుండ అధికారులు, సిబ్బంది సమీక్షలు నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో తప్పని సరిగా వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్ఠంగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా సాధారణ అబ్జర్వర్ ఎ. నర్సింహ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన తహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణలో నిర్వహించుటకు కృషి చేయాలని, ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న ఖర్చులను ఎన్నికల నియమావళి ప్రకారం నమోదు చేసే విధంగా చూడాలన్నారు. అభ్యర్థులు రోజువారిగా ఖర్చు చేస్తున్న వివరాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, నోడల్, జోనల్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి, సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ లో పొరపాట్లు దొర్లకుంట చుడాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలకులు ఎస్. జయశ్రీ, జెడ్పీ సిఈఓ. మాధురి షా, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ, పిడి హౌసింగ్ కొండదరామ్, డిపిఒ మాతృనాయక్, ఎలక్షన్ పర్యవేక్షకులు, నోడల్, జోనల్. ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం జాతరలో వైద్య సేవలు భేష్

**-ఇప్పటివరకు 268 మందికి చికిత్స-కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు**

**-మేడపల్లి వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి వెల్లడి**

**నల్లబెల్లి, జనవరి 30( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం మేడపల్లి ట్రైబల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్ది మేడారం (నాగరాజ్‌పల్లి)లో జరుగుతున్న శ్రీ శ్రీ సమ్మక్క సారక్క జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు గత నెల 28 నుంచి నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులో ఇప్పటివరకు 268 మంది భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.?కుష్టు రహిత సమాజమే లక్ష్యంజాతరలో ఏర్పాటు చేసిన క్యాంపును డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ ఈదురు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య, ఐసీడీఎస్ సిబ్బందితో కలిసి 'స్పర్శ్' ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.కుష్టు వ్యాధి బ్యాక్టీరియా ద్వారా సంక్రమించే అంటువ్యాధి అని దీనిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని కోరారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, నొప్పిలేని బొడిపెలు, వేళ్లు వంకరపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స పొందాలన్నారు. నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి బాధితులను గుర్తిస్తారని వివరించారు.మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.కుష్టు వ్యాధిగ్రస్తులను వివక్షకు గురిచేయకుండా మానవతా దృక్పథంతో చూడాలని కోరారు. ప్రజారోగ్యం కోసం వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ మధు, ఆరోగ్య విద్యా బోధకురాలు వసంత, సూపర్వైజర్లు కనకలక్ష్మి, అరుణ, ఆరోగ్య కార్యకర్తలు సుమలత, అనిత, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది మండల ప్రెసిడెంట్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లోని గాంధీ విగ్రహానికి పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలను కొనియాడుతూ వారి అడుగుజాడల్లో నడవాలని, ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, ఐ.వి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అరుగుల శ్రీనివాస్. ఆర్యవైశ్య నాయకులు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, పజ్జూరి జయహరి, బెజిగం బిక్షపతి, జైన రమేష్, గట్టు అమర్ నాథ్, గొడిశాల శివ రామకృష్ణ, మిరియాల రమేష్, సాయి కుమార్, దేవునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 18 వ వార్డ్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గ్యాదంగి తిరుపతి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 30.** ఫిబ్రవరి 11వ తారీఖున నిర్వహించే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ లోని 18 వ వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా గ్యాదంగి తిరుపతి శుక్రవారం రోజున వార్డు అభివృద్ధి ధ్యేయంగా రెండు సెట్లు నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మీ యొక్కఅమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మొగిలి రాజు ,గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ తో ఎలక్షన్ సాధారణ అబ్జర్వర్ బేటి

**మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల పై వివరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ అబ్జర్వర్‌గా నియమితులైన తెలంగాణ భాషా, సాంస్కృతి శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి ఐ.ఏ.ఎస్. తో శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తన ఛాంబర్‌లో భేటి అయ్యారు, పూల బొకేను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో జనగామ మున్సిపాలిటీ 30 వార్డులు, స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీలలో 18 వార్డులలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివరించారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయితీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన టీచర్లను, రెవెన్యూ, ఇజీఎస్ పనిచేస్తున్న అధికారులను నియమించామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని



కలెక్టర్ వివరించారు. ఈ బేటిలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పీ సిఇఓ మాదురి షా , జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ మాతృనాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## పగడాల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ఫిబ్రవరి 2న ఉత్సవం, పోస్టర్ ఆవిష్కరణ**

**ఖానాపురం/ జనవరి:30 (ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం ధర్మారావుపేటలోని.శ్రీ స్వయంభూ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్త , ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న తెలిపారు.



ఫిబ్రవరి 2న జరుగు కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను ఈసందర్భంగా గుడి ఆవరణలో ఆవిష్కరించారు. అంగరంగ వైభవంగా జరుగు వెంకటేశ్వర స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కర్త ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న , భద్రుతండ సర్పంచ్ బానోతు వీరన్న , కొత్తిమాట్ తండా సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్ , భగత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్ , జోకురి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల గడువు మొత్తం121 నామినేషన్లు

**నేడు నామినేషన్ల పరిశీలన**




**వర్ధన్నపేట జనవరి 30, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల దాఖలు కు గడువు ముగిసింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ గడువు ముగియగా అప్పటివరకు క్యూలైన్లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 121 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో కాంగ్రెస్ 48, బి ఆర్ ఎస్ 39, బిజెపి 19, స్వతంత్రులు 10, ఇతరులు 4. శనివారం అభ్యర్థుల నామినేషన్ లు పరిశీలన జరగనుంది.

## దర్గా ఉర్సు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, జనవరి 30(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేట ఉర్సు రోడ్డులో గల దర్గా హజరత్ సయ్యద్ అబ్దుల్లా షాహిద్ ఉర్సు ఉత్సవాలు ఫిబ్రవరి 03,04,05 తేదీలలో ఘనంగా చేపడుతున్నట్లు



నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉర్సు దర్గా పిఠాధిపతి నవీద్ బాబాసాహెబ్ మరియు ఉబెద్ బాబాసాహెబ్ చేతుల మీదుగా ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ దర్గా హజరత్ సయ్యద్ అబ్దుల్లా షాహిద్ ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాల విజయవంతానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రంగశాయిపేట దర్గా పిఠాధిపతి సయ్యద్ ఖాదర్ అలీ, దర్గా ముజావర్ సయ్యద్ బషీర్, సయ్యద్ అర్షద్, సయ్యద్ మెహరాజ్, దర్గా ప్రెసిడెంట్ జమీల్, వైస్ ప్రెసిడెంట్ యాకూబ్ అలీ, ఎండి నూరుద్దీన్, మీర్జా నసీరుల్లా బేగ్, వలి, సలావుద్దీన్, నసీరుద్దీన్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఓసి మహాధర్నాను జయప్రదం చేయాలి

**- హన్మకొండ ఓసి జేపిసి సమావేశంలో గోపు జైపాల్ రెడ్డి పిలుపు**



**దామెర, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పటిష్టంగా అమలు చేయడంతో పాటు అక్టోబర్ ఓసి ల హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 23న ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద ఓసి జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఓసీ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు పరిస్థితులు నిరాశాజనకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు జాతీయ స్థాయిలో ఓసీ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌కు షరతులు లేని ఐదేళ్ల కాలపరిమితి కల్పించాలనీ, ప్రస్తుతం ఉన్న ఆదాయ పరిమితి సరిపోవడం లేదని పేర్కొంటూ దాన్ని రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. అలాగే అన్ని సామాజిక వర్గాలకు క్రీమిలేయర్ విధానాన్ని సమానంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో ఓసీ వర్గాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని పేర్కొంటూ ఈడబ్ల్యూఎస్ విద్య, ఉద్యోగ పోటీ పరీక్షలకు వయో పరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు, నిరుద్యోగులకు ఫీజు రాయితీలు కల్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాకు ఓసీ వర్గాలకు చెందిన రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సమాజాలతో పాటు రిజర్వేషన్ పొందని అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్, కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు దినుకుల రాంబాబు మాట్లాడుతూ, ఓసీ ల హక్కుల సాధనకు పార్లమెంట్ ఆమోదం పొందే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 23న ఢిల్లీలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం మహాధర్నాకు సంబంధించినగోడపత్రికలనుఆవిష్కరించారు. ఈకార్యక్రమంలోం ాధారపు సంజీవరెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, తోట సురేష్, చకిలం రాజేశ్వర్ రావు, విసం రమణ రెడ్డి, ముదికంటి వెంకట్ రెడ్డి, లూదిపెల్లి గణపతి రెడ్డి, దొడ్డ మోహన్ రావు, వెలిశెట్టి రఘు, అంచురి విజయ్, వేణుగోపాల్, గుండా ప్రభాకర్, అవినీపెల్లి రవి, వీరన్న, శ్రీనివాస్, గన్ను రామానుజం, శంశెట్టి శ్రీనివాస్, విసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వైపు ప్రజా ప్రవాహం

**బిఆర్ఎస్ లోకి దుబాసి వెంకటస్వామి**





**పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరడం జరిగింది. వారితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన బొచ్చు సతీష్, దండ్ర వెంకట్, ఒంటేరు బాబురావు, కోగిల సుధాకర్ తదితరులు కూడా బిఆర్ఎస్ లో చేరారు. చేరిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందని, అందుకే నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ మరింత బలపడుతుందని, రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# 215 నామినేషన్లు..





**పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీలో చివర రోజు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారిగా నామినేషన్లు వేయడం జరిగింది. పట్టణంలోని మొత్తం 22 వార్డుల గాను బిజెపి 44 , బి.ఎస్.పి 15, సిపిఎం



3, కాంగ్రెస్ 66, బి ఆర్ ఎస్ 44, మిగతా పార్టీలు 17, స్వతంత్ర అభ్యర్థులు 26 మంది మొత్తం 215 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.

## 14వ వార్డులో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ప్రచారం

**అభ్యర్థి దీప్తి రాకేష్‌రావుకు ప్రజల ఆశీర్వాదం**



**పరకాల, జనవరి 30,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డులో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దీప్తి రాకేష్‌రావు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడగట్టారు. అదేవిధంగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు అభ్యర్థిని ఆశీర్వదిస్తూ తమ ఓటు మీకేనని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ముస్లిం ప్రాంతంలో నిర్వహించిన ప్రచారంలో ముస్లిం పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి దీప్తి రాకేష్‌రావును ఆశీర్వదించారు. దీనితో అభ్యర్థి హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని దీప్తి రాకేష్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జాకీర్ అలీ, పాడి భగవాన్ రెడ్డి, బండి వెంకటేష్, బీయబాని, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ప్రణవ్

**వీణవంక, జనవరి 30 (ప్రజాజ్యోతి) :** వీణవంక మండలం లో కుంకుమ భరణీ దేవతగా, కోట్లాది మంది కొంగు బంగారంగా కొలువై ఉన్న వనదేవతలు సమ్మక్క--సారలక్క తల్లుల ఆశీస్సులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మేడారంగా జరుగుతున్న సమ్మక్క--సారలక్క జాతరకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, పోరాట పటిమకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచిన సమ్మక్క--సారలక్క తల్లులను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమర్థంగా ఏర్పాట్లు చేసిన జాతర కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రణవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.